

రామవిజేతా ఫిలింస్
రామరాజ్యం
1973
కె. బాబూరావు
కె. ఎ. ప్రభాకర్
లక్ష్మీ ఫిలింస్

నటీనటులు :

జగ్గయ్య, ఎస్. వి. రంగారావు, గుమ్మడి, చంద్రమోహన్, ప్రభాకరరెడ్డి, రాజబాబు, అల్లు రామలింగయ్య
కె.వి.చలం, బాలక్రిష్ణ, సీతారామ్. సావిత్రి, చంద్రకళ, రోజారమణి, లీలారాణి, జ్యోతిలక్ష్మి (నాట్యతార)

అతిధి నటులు : నాగయ్య, డా॥ శివరామక్రిష్ణయ్య, జి. వరలక్ష్మి, సురభి బాలసరస్వతి

నూతన నటులు : శరత్‌బాబు, రైల్వేక్రిష్ణ, అచంట, బొడ్డేడ & సుజాత

మరియు....డా॥ రమేష్, బలిరెడ్డి, భూసారపు, మనోహర్, చంద్రమౌళి, భుజంగరావు, ఆనందమోహన్
మోదుకూరి సత్యం-చలపతిరావు-వర్మ-సూర్యనారాయణ-వనజ-ఉషాకుమారి-భవాని-యిందిర-బేబీలక్ష్మి

సినిమా కధ : కె. బాబూరావు
కథ ఆధారం : పోలాప్రగడ సత్యనారాయణ మూర్తి 'దీపశిఖ'
మాటలు : భమిడిపాటి రాధాక్రిష్ణ
పాటలు : ఆత్రేయ, సి నారాయణరెడ్డి దాశరధి, కొసరాజు
సంగీతం : ఘంటసాల
ప్లేబాక్ : ఘంటసాల, ఎస్. పి. బాల సుబ్రహ్మణ్యం, మాధవపెద్ది పి. సుశీల, ఎల్.ఆర్.ఈశ్వరి వసంత
ఛాయాగ్రహణం : బుల్ బులే
కళ : ప్రభాకర్
నృత్యాలు : వెంపటి సత్యం, రాజు, శేషు
ఎడిటింగ్ : కళ్యాణ సుందరం
నిర్మాత : కె. ఎ. ప్రభాకర్

మేకప్ : భద్రయ్య, భక్తవత్సలం, చక్రపాణి, మాధవరావు నాయుడు, క్రిష్ణ, సింగ్
దుస్తులు : బి. సుబ్బారావు
స్టిల్స్ : యూహాన్ జ జగన్
ప్రెస్ పబ్లిసిటీ : లక్ష్మి ఎడ్వర్‌టైజర్స్
ప్రెస్ రిలేషన్స్ : రాజేష్ ఎంటర్‌ప్రైజెస్. భరద్వాజ
రీరికార్డింగ్ : స్వామినాధన్ (విజయా గార్డెన్స్)
మాటలు రికార్డింగ్ : నాధన్ (కర్పగం) శివరావు (విజయా)
పాటల రికార్డింగ్ : కోటేశ్వరరావు (జెమినీ)
ప్రాసెసింగ్ , న్యూ ఎరా లేబరేటరీ
అసోసియేట్ డైరెక్టర్ : సి. నాగేశ్వరరావు; బి.ఎ.,
అసిస్టెంట్ డైరెక్టర్ : జి. శంభుప్రసాద్
స్క్రీన్‌ప్లే-డైరెక్షన్ : కె. బాబూరావు

రామరాజ్యం ★★★ కథాసంగ్రహం

కులమతాలు....గొప్పాబీదా తారతమ్యం....ఈర్షాద్వేషాలూ....కుట్రలూ-కుతంత్రాలు అనేవి లేకుండా న్యాయం, ధర్మం కూడుకుని సుభిక్షంగా, సస్యశ్యామలంగా సహజీవన సౌభాగ్యంతో కూడుకున్న ప్రజాజీవనం రామరాజ్యం!

ఎన్నో సంస్కృతులు - మరెన్నో భాషలుగల దేశంలో కోట్లాదిప్రజలమధ్య అటువంటి మహోన్నతమైన రామరాజ్యం ఒక్కసారిగా రావాలంటే కష్టం! పరిమితిగల అలవాట్లు - అభిరుచులుగల ప్రజలు నివసించే చిన్నచిన్న గ్రామాలలో అటువంటి రామరాజ్య స్థాపనకు నాందీపలికితే ఏనాటికైనా దేశం సౌభాగ్యవంతమై రామరాజ్యంగా మార్పుచెందగలదు.

అటువంటి ఒక చిన్నగ్రామం రామాపురం! కడుపునిండా తిండి - వంటినిండా బట్ట కలిగి సంతృప్తికరమైన జీవనం సాగిస్తున్న రామాపుర ప్రజలకు ధర్మానికి మారుపేరైన శేషయ్య దైవం! అతనిమాట వాళ్ళకి వేదం. రామాపురంలో రామరాజ్యస్థాపనే శేషయ్య ధ్యేయం. శేషయ్య ఒక్కగానొక్క కొడుకు వాసుకి ప్రాణాంతకంగా వున్నప్పుడు పక్క ఊరి డాక్టరు శంకరంవచ్చి అతని ప్రాణాలు నిలబెట్టాడు. సాక్షాత్తు ఆ భగవంతుడు డాక్టరు రూపంలో వచ్చి శేషయ్యగారి కొడుకుని కాపాడాడని ఆ డాక్టరు దేవుణ్ణి రామాపురంలో వుండిపోయేలా కోరారు ఆ ఊరి ప్రజలు!

వృత్తిని దైవంగా భావించే డాక్టరు శంకరం "సత్యా"నికి ప్రతిరూపం! రూపాయలకోసం కాకుండా మనిషి ప్రాణాలు నిలబెట్టడంలో జీవితానికి సార్థకతవుందని మనసారానమ్మి కుటుంబంతో సహా రామాపురానికి తరలివచ్చాడు. పట్నంలో చదువుకుంటున్న డాక్టరుగారి తమ్ముడు గోపాలం మంచి చెడులు చూసేబాధ్యత తన స్నేహితుడు లాయర్ రామనాథంగారికి స్వయంగా అప్పజెప్పివచ్చాడు శేషయ్య! శేషయ్యగారి కొడుకు వాసుని మెడిసన్ చదివించమని ప్రోత్సహించాడు శంకరం!....శంకరం-శేషయ్యల స్నేహం నలుగురికీ అదర్శవంతంగా బలపడింది. రామాపురానికి డాక్టరుగారిరాకతో - ఆ వూర్లో మరింత సుఖసంతోషాలు వెల్లివిరిశాయి. ఆయన ప్రోత్సాహంతో నలుగురూ కూడి శ్రమదానంతో మంచినీటి చెరువు తవ్వుకున్నారు. మరిన్ని మంచి కార్యాలకు పూనుకొన్నారు, కడివెడు పాలను విరగ్గొట్టడానికి ఒక ఉప్పురాయి చాలు. సాఫీగా జీవనం సాగుతున్న రామాపురంలో వీరాచారి - కనకయ్య వేరుపురుగుల్లా బయల్దేరి వర్గవిభేదాలకు నడుం కట్టారు. ప్రెసిడెంట్ చంద్రయ్య పక్కనచేరి అతని మనసు కలుషితం చేశారు. చెరువునిర్మాణంలో స్కూలు భవనాల

కట్టడంలో దొంగపద్దులు ప్రారంభం అయ్యాయ్। కంచే చేను మేసినట్లు చంద్రయ్య అనుచరులతో చేసే అఘాయిత్యాలకు హద్దులేకుండా పోయింది. ఏటాజరిగే పోలేరమ్మజాతర ఆనవాయితీగా శేషయ్యగారింటినుంచిగాక ప్రెసిడెంటు చంద్రయ్య యింటినుంచి బయల్దేరడంతో రామాపురంలో రాజకీయాలు పరాకాష్ట నందుకున్నాయ్। శేషయ్యద్వారా తమ్ముడిచదువు కోసం పంపిన డబ్బు అతనికి అందకపోవడంతో శేషయ్యగారంటే డాక్టరుగారికి దురభిప్రాయంఏర్పడింది. మాటామాటా అనుకున్నారు. ఈ బలహీనతను ఆయుధంగా ఉపయోగించుకోవాలని డాక్టరుగార్ని తమవైపు చేర్చుకున్నారు చంద్రయ్య వర్గం. తాను కోరి తీసుకొచ్చిన డాక్టరు శంకరానికి పోటీగా కొడుకు వాసుచేత ప్రాక్టీసు పెట్టించాడు శేషయ్య।

అక్కడ పట్నంలో....

నిరంతరం న్యాయంకోసం పోరాడే లాయర్ రామనాథంగారిని చూసిన గోపాలం- 'లా' చదివి ధర్మానికి, న్యాయానికి సేవచేస్తూ సాటి మనుష్యులకు సహాయపడటంలో తృప్తివుందని భావించి తానొక పెద్ద ఆఫీసరవ్వాలనే అన్నగారి మాటను త్రోసిపుచ్చుతాడు. 'లా' పూర్తిచేసి అక్కడే ప్రాక్టీసు ప్రారంభించిన గోపాలం రామనాథం గారి మేనకోడలు విజయను ప్రేమించి పెళ్ళిచేసుకుంటాననడంతో అన్నగార్ని మరోమారు ఎదిరించిన వాడయ్యాడు. కష్టాలను సహించి, స్వార్థపరుల బెదిరింపులకు ఎదురుతిరిగి రామరాజ్య స్థాపనకు తీవ్రంగా కృషిచేసిన ధర్మప్రభువుగా తలచిన ప్రజలే - ఈనాడు శేషయ్యమీద ఎదురుతిరిగారు. ఇన్నాళ్ళూ మా డాక్టరుగారి మనసు గొప్పదంటూ నెత్తిన పెట్టుకున్న ప్రజలు ఆ డాక్టరుగారింటిమీదే ఆగ్రహావేశాలతో విరుచుకుపడ్డారు. మానవసేవే మాధవసేవగా రాత్రీపగలూ అనకుండా నిద్రాహారాలుమాని ఎముకలువిరిగేలా సేవచేసిన డాక్టర్ శంకరానికి ఇదేనా ప్రతిఫలం। తాను నమ్మిన ధర్మాన్ని విడనాడక రామాపురంలో రామరాజ్యస్థాపనకు నిరంతరం కృషిసల్పిన శేషయ్యయందు ప్రజలు చూపవల్సిన కృతజ్ఞత ఇదేనా? న్యాయంకోసం నిరంతరం పోరాడుతూ ఎందరికో ఎన్నోసమస్యలను పరిష్కరించిన నిజమైనన్యాయవాది రామనాథాన్ని ఎంతోకాలంగా వేధిస్తున్న సమస్యకు పరిష్కారం లేదా?

మధ్యతరగతి కుటుంబాలలోని బరువుబాధ్యతలు. సంఘర్షణలు ఆహ్లాదకరమైన ప్రణయదృశ్యాలు గల గ్రామీణ ఇతివృత్తం రామరాజ్యం' కుటుంబసహితంగా చూడండి। మళ్ళీ మళ్ళీ చూడండి॥ ★

పాటలు

పాట 1

రచన : దాశరధి

పాడినవారు : శ్రీమతి పి. సుశీల

రావయ్యా....నల్లనయ్యా!
నీ రాధ మనవి వినవయ్యా
బృందావనిలో ఆటలాడే
యమునా తటిపై పాటపాడే
వెన్నెలలో సురపొన్నల నీడల
హాసముతో-విలాసముతో
సదా నిను కొలుచుటే భాగ్యమయా ॥రావయ్యా॥
అనురాగానికి నీవె నిలయం
ఆత్మీయతకు నీవె రూపం
అందరికీ నీ చరణమె శరణం
రాగముతో....సరాగముతో
సదా నిను తలచుటె పుణ్యమయా ॥రావయ్యా॥

పాట 2

రచన : ఆచార్య ఆత్రేయ

పాడినవారు : ఘంటసాల బృందం

ఇదే రామ రాజ్యము
మా గ్రామ రాజ్యము
సమతతో....మమతతో
సాగిపోవు రాజ్యము ॥ఇదే॥
మాకు లేని దొక్కటె స్వార్ధము
మాకు రాని దొక్కటే వైరము
చేతకాని దొక్కటే ద్రోహము
అందుకే మాది రామరాజ్యము ॥ఇదే॥
మాలో ఒకడికైన వున్ననాడు
ఊరిలో ఉండడు లేనివాడు
విదురవోడు యిక్కడ కుంభకర్ణుడు
పనిచేసే తినాలి ప్రతీ ఒకడు ॥ఇదే॥
బాపూజీ కలలు కన్న సత్యరాజ్యము
నెహ్రూతో మొలకెత్తిన ప్రజారాజ్యము
ఇందిరమ్మ పందిరల్లిన ప్రగతి రాజ్యము
మా చెలిమితో చెమటతో పెంచుతున్నాము॥ఇదే॥

పద్యం 3

రచన :పి. వి. భద్రంగారు

(తులసీ జలంధరలోని పద్యం) పాడినవారు: మాధవపెద్ది

నరికెద ముక్కముక్కలుగ నన్నెదిరించెడి వీరులెల్లరిన్
పెరికెద రెండుకన్నుల శపింపగజూచెడి మౌనులెల్లరిన్

చరచెద నెత్తుగొల్క నను చూచెడి పైరివారమున్
తురుమొనరింతు నన్నుగని దోసములెన్నెడు నీచులందరిన్

పాట 4 రచన : సి. నారాయణరెడ్డి
పాడినవారు : పి. సుశీల, ఎస్. పి. బాలసుబ్రహ్మణ్యం

విజయ : ఏమండి లేతబుగ్గల లాయర్‌గారూ
ఎందుకండీ ఇంతలోనే కంగారు
అయ్యో రామా.... అయ్యో రామ।
గోపాలం : గుళ్లోని మాట వింటె అమ్మాయిగారూ
గుండెల్లో గుబులేసింది బొమ్మాయ్‌గారూ
అయ్యో రామా.... అయ్యో రామా।
విజయ : పిల్లా పాపా కలగాలనీ
చల్లని దీవెన వినలేదా। ఆ–
దీవెన వింటూ ఔనంటూ
కోవెల గంటలు అనలేదా।
గోపాలం : పిల్లలు వద్దంటానా। ఈ
పిల్లను కాదంటానా। ఆ
పెళ్ళికానిదే ఎలాగనీ
తల్లకిందు లౌతున్నానమ్మి ॥ఏమండి॥
విజయ : మొన్నటి కలలో పిలిచావు
ముద్దులు యిమ్మని అడిగావు! మరి
తోడుగ సాగే ఈవేళ
ఆడపిల్లలా బెదిరేవు।
గోపాలం : ముద్దులు వద్దంటానా। ఆ
ముచ్చట కాదంటానా। మన
పెద్దల తీర్పువినాలనీ
ఒదికగా వేచి వున్నానమ్మి ॥ఏమండి॥
విజయ : ఏమండి లేత బుగ్గల లాయర్‌గారూ
గోపాలం: ఎందుకమ్మ ఇంతలోనె కంగారు
విజయ, గోపాలం : అయ్యో రామ.... అయ్యో రామ।

పాట 5 రచన : సి. నారాయణరెడ్డి
పాడినవారు : ఎస్.పి.బాలసుబ్రహ్మణ్యం, వసంత

వాసు : ఏఏఏ కన్నెబేబీ.... ఓ గులాబీ
హుష్-నన్ను రానీ.... హుష్-అందుకోనీ
ఏమైనగానీ.... నువ్వే నా రాణీ।
మణి : అప్పుడేనా? ఆగు ఆగు....
అమ్మబాబో.... గుండె గుబులు....
వాసు : ఎక్కడా.... మణి : ఇక్కడా
వాసు : నువ్వెక్కడా.... మణి : నేనిక్కడా....
వాసు : ఎక్కడా.... యింకెక్కడా ...
మణి : ఇదుగో–ఈ పొదలో....

వాసు : పొదలో దాగుమల్లీ—ఈ
అదనే రాదు మళ్లీ ॥
మణి : కానీ-ముందు పెళ్లి —
ఆపైన ఆపైన....ఆపైన
వాసు : ఆపైన ? మణి : అ..అ..అ..అ....
వాసు : గిలిగిలి అ ఆ....గిలిగిలి ఇ ఈ ...
గిలిగిలి ఉ ఊ గిలిగిలి ఎ ఏ.... ॥ఏఏఏ॥
వాసు : ఓ ప్రియా.... మణి : ఓ ప్రియా ...
వాసు : ఓహో ప్రియా....ఓ నా ప్రియా....
ముద్దిడినా నీ పెదవిపై
ముసిముసి నవ్వునై
మణి : ఒదగనా నీ కౌగిలిలో పూల చెండునై—
వాసు : అలాగే ....
మణి : అఅఅఅ....అఆ....
వాసు : గిలిగిలి అ ఆ....గిలిగిలి ఇ ఈ....
గిలిగిలి ఉ ఊ ....గిలిగిలి ఎ ఏ....

పాట 6 రచన : కొసరాజు
పాడినవారు : ఎల్. ఆర్. ఈశ్వరి

గెలుపుల రాణిని కదరా
ఇక నిను వదలను పదరా
ముసిముసి నవ్వుల మిఠారి చూపుల
గుమ్మెత్తిస్తారా
సమయమిదే రారా.... ॥గెలుపుల॥

కన్నులు మూసుకున్నావంటేనే కల్లోవచ్చి ఊపేస్తా
కళ్ళు తెరచి చూశావంటేనే—నీ
వొళ్లో వచ్చి వాలేస్తా
మనసూ మనసూ కలిపేస్తా
మైకంలో నిను తేలుస్తా
వెచ్చవెచ్చనీ కౌగిటిలోనా
ముచ్చటలన్నీ తీరుస్తా ॥గెలుపుల॥

ఎన్నడు నీవు చూడని స్వర్గం
ఎదురుగ యిపుడే చూపిస్తా....
నవనవలాడే నా వయసంతా
నీ చేతులకే అందిస్తా....
తేనె వాగులో ఈదిస్తా
ఆనందంలో మురిపిస్తా
ఇలాంటి సుఖమూ ఎక్కడ లేదని
నీ—చేతనే చెప్పిస్తా.... ***

శ్రీ పద్మనాభ, విజయవాడ-3.

